# అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించిన హైదరాబాద్ అమీనా!

47

పదకొండేళ్ళ అమీనాను రక్షించిన అమృతా అహ్లూవాలియాతో ఒక ఇంటర్వ్యూను టి.వి.లో టెలికాస్ట్ చేసిన కొన్ని గంటలలోనే కెనడాలో బెల్ట్ బ్రైడ్ అమీనా ట్రస్ట్ ప్రారంభమయ్యింది. సౌది అరేబియాకు చెందిన యాహ్యా అల్ సగీష్ అనే వృద్ధుడి కబంధ హస్తాల నుంచి అమీనాను ఇండియన్ ఎయిర్‌లైన్స్ రక్షించింది. ఈ విషయం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడం తెలిసిందే. మంగళ, గురువారాలలో యాజ్ ఇట్ హాపెన్డ్ అంటూ టి.వి.లో ఇరవై నిముషాలు ప్రసారంచేసిన అమీనా విషాద గాథ చూసి కెనడా వాసులు, అమెరికన్లు కూడా కదిలిపోయారు. ట్రస్టుకు డాలర్లు కుప్పతెప్పలుగా రావడం ప్రారంభమయ్యాయి, అన్నారు అమ్రిత. ఈ విషయం నాకు అక్కడ ఉన్న మిత్రులు శ్రేయోభిలాషులు తెలిపారు. అని చెప్పారామె. జనం నాకు ఫోన్ చేసి డబ్బుకు సంబంధించి ఏం కంగారుపడాల్సిన పనిలేదు. దేశంలోకెల్లా ప్రతిభావంతుడైన లాయర్‌ను అమీనా కేసు వాదించడానికి నియమించమని చెబుతున్నారు, అన్నారు అమృత. నిస్సహాయురాలైన అమీనాకు మాత్రం చట్టం రక్షణ కల్పించాలని ప్రపంచవ్యాప్తంగా ప్రజలంతా కోరుకుంటున్నారు. అమీనా విషాదగాథ వినగానే షాక్ తిన్నట్లు ఫీలయ్యారని కెనడాకు చెందిన టి.వి. ఇంటర్వ్యూయర్ క్రిస్టోఫర్ అమృతకు చెప్పారు. అయితే ఇక్కడ అమీనా రక్షణాలయంలో ఉందనీ, కోర్టులు ఆమెను ఎవరూ కలుసుకోవడానికి కూడా అనుమతించడం లేదని తెలిస్తే విస్తుపోతారని అంటున్నారు అమృత. అమీనాను కలుసుకోవడానికి అమృత పెట్టుకున్న దరఖాస్తును కోర్టు శుక్రవారం తిరస్కరించింది.

అమీనా ఇప్పుడు నన్ను తిట్టుకుంటూ ఉండవచ్చు. నే నే ఆమెను బలవంతంగా నారీనికేతన్‌లో బంధించి ఉంచానని ఆమె భావిస్తూ ఉండి ఉంటుంది. పాటియాలాలో అమీనా గృహనిర్బంధంలో ఉండగా ఆమె కడుపునొప్పితో బాధ పడుతుండటంతో అమృతా శుక్రవారం ఆమె కోసం మందులు, అలంకరణవస్తువులు బట్టలు కొనుగోలుచేశారు. అమీనా పట్ల ఎక్కువ బాధ్యతగా మానవతాదృక్పథంతో వ్యవహరించాల్సిందిగా అమృత్ జడ్జిలను కోరారు. కోర్టు వ్యవహారాలు చాలా కాలం తీసుకుంటాయి. నిజమేకానీ అమీనా ఎంతకాలం నారీనికేతన్‌లో ఉండాలని ఆమె ప్రశ్నిస్తున్నారు. అమృత అమీనాను తనతో ఇంటికి తీసుకువెళ్ళాలనే ఉద్దేశంతో ఉన్నారు. తనతో ఇంటికిరమ్మని అడిగితే అమీనా, మీరు నాకు పెళ్ళిచేసి పంపేస్తారా అని అడిగినట్లు అమృతా తెలిపారు. అమ్మానాన్నలను కలుసుకోవాలని ఆ పసి హృదయం తహతహలాడుతున్నట్లు అమృతా



అమృతా అహ్లూవాలియా

చెప్పారు. తన తల్లిదండ్రులు అమీనాబాధ్యతలుతను స్వీకరించడాన్ని పూర్తిగా సమర్థిస్తారని అమీనా అన్నారు. పసిపిల్లలకు నామకరణోత్సవం చేసినట్లుగా అమీనాకు కొత్తపేరు పెట్టాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఆమెకు అంజు అనే పేరు పెట్టదలుచుకొన్నట్టు అమృత అన్నారు. ఆ పేరు చనిపోయిన అమృతా చెల్లెలి పేరు, అయితే అమీనా ముస్లింమతస్థురాలుకనుక ఆమెను అంజుమన్ అని పిలవదలుచుకున్నట్టు అమృతా అన్నారు. అమీనా రూపంలో మా చెల్లెలే మళ్లీ మాకుటుంబంలోకి వచ్చిందని భావిస్తున్నట్టు ఆమె చెప్పారు. అమీనాను వారి సాంప్రదాయాలకు అనుగుణంగా పెంచడానికి అమృతా నిశ్చయించుకున్నారు.

—ఊహ



తండ్రి, భర్తతో అమీనా

## ఈ వారం కథ

( 11 పేజీ తరువాయి)

మేమిద్దరం మా ఇద్దరి పిల్లలతో హైదరాబాద్ చేరుకున్నాం. ఓ సంవత్సరం ఇట్టే గడిచిపోయింది. అనుకోకుండా ఒక రోజు రాధ దగ్గరి నుండి ఉత్తరం వచ్చింది. పాపం దానికి ఉత్తరాలు వ్రాసే అలవాటు కూడా లేదు. కొక్కిరిబిక్కిరి అక్షరాలతో పది పంక్తులు వ్రాసింది. ఆ ఉత్తరం చదివి చాలా ఆశ్చర్యపోయాను. సునీతకిచ్చాను. సునీత ఏం మాట్లాడలేదు.

"అసలే ఇది ఒక సమస్య అయిందనుకొంటే మరో సమస్య సృష్టించేటట్లుంది" అన్నాను.

"సమస్య ఏముంది? కాస్త నింపాదిగా ఆలోచించండి. తను సమస్యకు పరిష్కారం చూపిస్తోంది."

"సునీతా! నువ్వు పట్టణం పిల్లవు. చదువుకొన్నదానివి. ఇప్పుడు మహానగరంలో ఉంటున్నావు. ఎంత గొప్పగానైనా ఆలోచించగలవు. మన చిన్న ఊరి గురించి ఆలోచించు. మన సమాజం, సంప్రదాయం, ఇరుగూ, పొరుగు... ఆ ఊళ్లోనే ఉండవలసిన అమ్మ... ఇంకా సునందకు పెళ్లి కావాలి. మంచికీ, చెడుకూ పలికే బంధువర్గం కావాలి..."

సునీత నన్నే వింతగా చూస్తోంది.

"ఏమిటలా చూస్తున్నావు?"

"ఇన్నాళ్లూ మీ గురించి నేనెంతో గర్వపడేదాన్ని. మీ మంచితనానికి పొంగిపొయ్యేదాన్ని. అందరిలా ప్రగల్భాలు పలకరు, చేసే మంచేదో చేసి చూపిస్తారనుకొనే దాన్ని. కాని ఇప్పుడు మీరు ఆలోచిస్తున్న తీరు... ఇంతేనా మీ గుండె బలం."

"నువ్వు ప్రాక్టికల్ గా ఆలోచించు. మొండితనాన్ని గుండెబలమనరు."

"నేను ప్రాక్టికల్ గానే ఆలోచిస్తున్నాను. రాధను మీరు చదివించలేదు. ఏదో విధంగా పెళ్లి చేశారు. చెప్పరాని, చెప్పుకోలేని బాధలకు గురవుతున్నప్పుడు అక్కడే ఉంచాలని చూసారు. తెగువ ఉన్నందున ధైర్యం చేసి వచ్చేసింది. సమాజాన్ని ఎదుర్కొంది. ఇన్నాళ్లకు తనను తనుగా ప్రేమించేవాడు పెళ్లి చేసుకోటానికి ముందుకొచ్చాడు. ఇంకేం కావాలి? ఎంత ప్రేమ ఒలకపోసినా ఆ ఇంట్లో రాధకున్న స్థానమేమిటి? ఇంక ముందు ముందు ఎన్ని మార్పులొస్తాయి. ఆమె భారాన్ని, ఆమె కొడుకు భారాన్ని నెత్తిన వేసుకొనే వాళ్లున్నారా? తనకంటూ ఒక ఇల్లు ఏర్పడుతుంది. ఇక ముందయినా సుఖపడుతుంది. మీ మీద ఎంత నమ్మకం లేకపోతే ఈ ఉత్తరం వ్రాస్తుంది?"

"ఎవరి అదృష్టాన్ని ఎవరు పాడుచెయ్యగలరు? కాకపోయినా ఆ అమ్మాయిని ఇంకా పై చదువులు చదివించాలనేది మాత్రం మరవకండి."

"అమ్మ ఏమంటుందో? పాతకాలం మనిషి..."

"మీ పిచ్చిగాని ఏ తల్లి కూతురి సుఖం కోరుకోదు? ఒకోసారి మనం పాతకాలం మనుషులనుకొనే వాళ్లే చాలా ఆధునికంగా ఆలోచిస్తారు."

నేను మూడు రోజులు సెలవు పెట్టి ఆ ఊరు వెళ్లాను. ఆ అబ్బాయిని కలిశాను. మ్యా



లు టీచరు. నాకూ నచ్చాడు. అతని భుజం తట్టి వచ్చేశాను ఇంటికి.

"అమ్మా, రాధ..."

"నాకు తెలుసురా" అంది అమ్మ. "ఎక్కడో ఒక చోట అది సుఖపడనీ. రాఘవకు తెలిస్తే దీన్ని తవ్విపాతేస్తాడు. ఇక్కడ చుట్టుపక్కలవాళ్లు ఛీ కొడతారు. కొన్నాళ్లే అదంతా. దాని బతుకు బాగుపడటానికి మనం ఆ మాత్రం మాటలు పడలేమా?"

అమ్మ ధైర్యానికి విస్తుపోయాను. హైదరాబాద్ వచ్చేస్తూ రాధ చేతిలో వెయ్యి రూపాయలు పెట్టాను. అది నా కాళ్లకు దండం పెట్టింది. "బదిలీ చేయించుకొంటారట" అంది. దాని తల నిమిరి వచ్చేశాను.

మరో పదిహేను రోజులకు రాఘవ నుండి ఘాటుగా ఉత్తరం వచ్చింది. "రాధ చచ్చినా బాగుండేది. ఇప్పుడైనా చచ్చినట్లే లెక్క. అందుకే శ్రాద్ధం పెట్టేస్తున్నాను..."